


# నవభూమి హైదరాబాద్

20 జనవరి,2025 సోమవారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ..ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ..ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.

ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, %వీణా% కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు



జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి - సి.ఎస్. శాంతి కుమారి**

ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని,ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్?

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్? ల్యాండ్? ప్రతినిధులతో సీఎం చర్చలు

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** సింగపూర్?లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్? రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరపున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు.



బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు.

క్యాపిటల్? ల్యాండ్? సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# ట్రాఫిక్ నియంత్రణకు పాడ్ కార్లు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మెట్రో స్టేషన్ నుంచి నేరుగా కార్యాలయాలకు.. బహుళ జాతి సంస్థల్లో విధులకు.. బహుళ అంతస్తుల భవనాలకు ప్రత్యేక మార్గా ల్లో నేరుగా వెళ్లగలిగితే ఎలా ఉంటుంది? అచ్చంగా ఇలాంటి వ్యవస్థనే నగరంలో అందుబాటులోకి తీసుకు రావాలని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎం ఆర్ఎల్) సంకల్పించింది. పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (పీఆర్‌టీ) లేదా పాడ్‌ట్యాక్సీ పేరుతో కొత్త రవాణా వ్యవ స్థను పరిచయం చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ లో భాగంగా పాడ్ కార్ లేదా పాడ్ ట్యాక్సీలను పరిచ యం చేసి.. ప్రత్యేక కారిడార్లలో వాటిని నడిపేందుకు రూ.1,480 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా లేదా ఫిబ్రవరి మొదటి వారంలో డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పించి, అనుమతులు, నిధులు కోరనున్నట్లు తెలుస్తోంది.రెండో దశ మెట్రోరైల్ ప్రాజెక్టు పూర్తయ్యేలోగా(2029 లక్ష్యం) పాడ్ కార్లను అందుబాటులోకి తీసుకువచ్చే దిశలో వడివడిగా అడు గులు వేస్తోంది. హైటెక్‌సిటీ, కొండాపూర్, మాదా పూర్, రాయదుర్గం పరిసర ప్రాంతాల్లోని మెట్రోస్టేషన్లు, కార్యాలయాలు, బహుళ అంతస్తులకు పాడ్ కార్ల సేవల ను 2 కారిడార్లలో అందుబాటులోకి వస్తుంది.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్ జనవరి 19, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను పట్టి పీడిస్తున్న భూతాల్లో 'డ్రగ్స్' ఒకటి. ముఖ్యంగా.. యువతీ యువకులు ఈ డ్రగ్స్‌కు బానిసలై, తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఇది చట్టవిరుద్ధమని తెలిసినప్పటికీ.. దుండగులు అడ్డదారుల్లో ఈ డ్రగ్స్‌ను సరఫరా చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసు అధికారులు హైదరాబాద్‌ను 'డ్రగ్స్ రహిత సిటీ'గా మార్చేందుకు తీవ్ర కసరత్తులు చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి.. పంటల్లో చీడపురుగుల్లాగా డ్రగ్స్ అమ్ముతున్న దుండగులను వేటాడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. మాదాపూర్‌లో గంజాయి, హాష్ అయిల్ కలకలం సృష్టించింది. 830 గ్రాముల గంజాయితో పాటు 14 గ్రాముల హాష్ అయిల్‌ను శంషాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఐటీ క్యారిడార్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే టార్గెట్‌గా కేటుగాళ్లు గంజాయి విక్రయిస్తున్నారు. మాదాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, నానక్ రామ్ గూడలో ఉండే విద్యార్థులకు ఓ గ్యాంగ్ గంజాయి అలవాటు చేశారు

## శంకరి మ్యూజిక్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్, కూచిపూడి డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ 17వ వార్షిక దినోత్సవ వేడుకలు



**ఖైరతాబాద్, జనవరి 19( నవభూమి ప్రతినిధి)-** రవీంద్రా భారతిలో శంకరి మ్యూజిక్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్,కూచిపూడి డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ 17వ వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోలో డ్యాన్స్ ప్రెజెంటేషన్లువిద్యార్థులు ప్రదర్శించిన దాన్స్లు చూపరులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగీత రామకృష్ణ శ్రీపదలాస్యం విద్యార్థుల. ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఉత్తమ విజేతకు అవార్డు ప్రదానం చేశారు. డా కిషోర్ ,బిడుగు ప్రసాద్ కుమారి ,పి సాయి సహస్ర ,జింక బిందు ,దేదీప్య విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.పాల్గొన్న వక్తలు ప్రముఖులు అవార్డు గ్రహీతలకూ అభినందనలు తెలిపారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈటల స్ట్రాంగ్ కౌంటర్

### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజిగిరి జనవరి19, (నవభూమి న్యూస్):** గత పాలకులు 1998 సంవత్సరంలో అరుంధతి నగర్ లో కుటుంబ నియంత్రన చేసుకున్న వారికి అప్పటి ప్రభుత్వం పట్టాలను ఇస్తే వాటిని కూల్చడం ఏమిటని మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్ రెవెన్యూ అధికారుల తీరుపై మండి పడ్డారు. జవహర్నగర్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతినగర్లో పర్యటించారు. ఇటీవల రెవెన్యూ అధికారులు అరుంధతినగర్లో కూలగొట్టిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే కూల గొట్టడమే అజేండాగా పెట్టుకుందని అరోపించారు. జవహర్నగర్లో పేదకుటుంబాలే నివాసం ఉంటున్నాయని ఇక్కడ కూల్చిన రేకుల షెడ్లకు రూ.50 వేలు, స్లాబ్లకు రూ,2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్దవాళ్లు కోట్లాది విలువైన భూములను కొల్లగొడుతుంటే పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం జవహర్నగర్ లోని పేదలపై మాత్రం తమ ప్రతాపాన్ని చూపుతున్నారని విమర్శించారు. రెవెన్యూ అధికారులపై మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికైనా పేదల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రంరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్యాదవ్, కార్పొరేటర్ పానుగంటి బాబు, నాయకులు రంగుల శంకర్, జవహర్నగర్ పార్టీ అధ్యక్షులు కమల్, సంతోష్, సందీప్, యాదగిరి, అరుంధతి వాసులు తదితరులు పాల్గొన్నారు

## కెటిఆర్ను కలిసిన ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్-నవభూమి:** నంది నగర్ నివాసంలో మాజీ మంత్రి వర్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కెటిఆర్ ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ కలువడం జరిగింది.

## జేఎన్టీయూ హెచ్ అనుబంధ కళాశాలల ప్రతినిధులతో ఇంటరాక్షన్ మీటింగ్

- యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి పలువురు ఉన్నతాధికారులు హాజరు
- అమలు చేయదగిన నిర్ణయాలు, పరిష్కారాలను వివరించే కార్యాచరణ ప్రణాళిక ప్రకటన





**కూకట్పల్లి, జనవరి 19 నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ అనుబంధ కళాశాలలైన ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ కళాశాలల ఆటోనమస్, నాన్ ఆటో నమస్ చైర్మన్, సెక్రటరీలతో పాటు ప్రిన్సిపాల్ ల ఇంటరాక్షన్ సమావేశం ను ఆదివారం యూనివర్శిటీ క్యాంపస్ లోని జేఎన్టీ యూ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జేఎన్టీయూ హెచ్ ఉపకులపతి, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఎస్. తారా కళ్యాణి, డైరెక్టర్, నాన్-ఆటోనమస్, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డైరెక్టర్, ఆటోనమస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కే. వెంకటేశ్వర రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ...ఉన్నత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, పాతబడి ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ సిలబస్, నియంత్రణ మండళ్ల ఆదేశాల కఠినత గురించి వివరంగా చర్చించారు. ఇంజినీరింగ్ కోర్సుల సిలబస్ ఏఐసీటీఈ మార్గదర్శకాల ప్రకారం తరచూ నవీకరిస్తు కోర్సులలో ఏటా మార్పులు చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యా సంస్థలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. ఆర్థిక సమస్యలు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలకు సంబంధించి వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్నామని...వాటికోసం మార్చి 8 నాటికి నిధులు విడుదల చేయబడతాయని స్పష్టం చేశారు. అనంతరం జేఎన్టీయూ హెచ్ రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు భూమిక పర్యవేక్షణ మాత్రమే కాకుండా, విద్యాసంస్థలకు మద్దతు మరియు మార్గనిర్దేశం చేయడం అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు, ఆర్థిక వాస్తవాల మధ్య సమతుల్యతను కాపాడడంలో చైర్మన్ తోపాటు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే. వెంకటేశ్వర రావు స్వాగత ఉత్సవంలో మాట్లాడుతూ.. వివిధ ఆటోనమస్, నాన్-ఆటోనమస్ కళాశాలల చైర్మన్, సెక్రటరీలు, ప్రిన్సిపాల్స్ ఈ మీటింగ్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశం మంచి ఇంటరాక్షన్ అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్. తారా కళ్యాణి చర్చించిన అంశాలకు సంబంధించిన అమలు చేయదగిన నిర్ణయాలు, పరిష్కారాలను వివరించే సమగ్ర పత్రం సిద్ధం చేస్తున్నట్లు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారు. అలాగే కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన అఫిలియేషన్ ప్రక్రియలను వివరించి.. విశ్వవిద్యాలయం ఉన్నత ప్రమాణాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని కృతజ్ఞతలు ఆమె తెలియజేశారు.

## రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావుకు లేదు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీకి కట్టుబడి ఉంది
- సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు ప్రక్రియకు కృషి



**కూకట్పల్లి, జనవరి 19, (నవభూమి ప్రతినిధి) :** రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు కు లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆదివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు లేదని, పదేళ్ళ పరిపాలనలో ఒక్క రేషన్ కార్డ్ అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ ఇస్తామన్నారు. హరీష్ రావుకు సిగ్గు లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లుడుతున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతులు, ఉద్యోగాల భర్తీ విషయంలో హరీష్ రావు కి, కేటీర్ కి, ఈ బిఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లుతున్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఓ వైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.

# అల్విన్ కాలనీ డివిజన్‌లో బీజేపీని మరింత పటిష్ట పరచాలి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, జనవరి 19, (నవభూమి ప్రతినిధి) :**అల్విన్ కాలనీ డివిజన్ లో బీజేపీ ని మరింత పటిష్ట పరచాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం అల్విన్ కాలనీ డివిజన్ పటేల్ కుంట పార్క్ ఎదురుగ ఉన్న బిజెపి కార్యాలయంలో అల్విన్ కాలనీ డివిజన్ నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ పదవి బాధ్యతల స్వీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, డాక్టర్ నరేష్, నరేందర్ రెడ్డి లతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ లు పాల్గొని రమేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్లో కాషాయ జెండ ఎగురవేయడం ఖాయమన్నారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవరావు, మణిభూషణ్, స్రవంతి, నర్సింగ్ యాదవ్ లు కూడా శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్, శ్రీహరి యాదవ్, అరుణ్, నవీన్ గౌడ్, వంశీ రెడ్డి, నర్సింగ్, లలిత రెడ్డి, సురేష్, చాంద్, అనూష, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నేత సంతోష్ కుమార్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, జనవరి 19, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి బీజేపీ సీనియర్ నాయకులు సంతోష్ కుమార్ గుప్తా జన్మదినం సందర్భంగా ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాజేశ్వరరావు సంతోష్ కుమార్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీ, ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరి ప్రచారంలో పాల్గొన్న మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్ తెలంగాణ

**ఖైరతాబాద్, జనవరి19 (నవభూమి ప్రతినిధి)-** ఢిల్లీ... ఎన్నికలలో కాంగ్రెస్ నాగలోయ్ అసెంబ్లీ అభ్యర్థి రోహిత్ చౌదరి ప్రచారం లో పాల్గొన్న మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్ తెలంగాణ పాల్గొని మాట్లాడుతూ రోహిత్ చౌదరి నీ అసెంబ్లీ అభ్యర్థి గా అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మేడ్చల్ జిల్లా మహిళ కమిటీ అధ్యక్షురాలికి సన్మానం చేసిన బండి





**కూకట్‌పల్లి, జనవరి 19, (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ జిల్లా మహిళ కమిటీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన రాజనోళ్ల లక్ష్మీ ని ఆదివారం బాలనగర్ పార్టీ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రమేష్ ఆమెతో పాటు జిల్లా కమిటీ, కూకట్ పల్లి నియోజకవర్గం మహిళా కమిటీ బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లను శాలువాతో బండి సమక్షంలో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియచేసారు. పార్టీ అభివృద్ధి కోసం రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత లేని రోడ్డులు - పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు

- దాదాపు కోటి రూపాయలతో వేసిన రోడ్డులలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- పత్తాలేని ఇంజనీరింగ్ అధికారులు
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గాంధీనగర్ వేసినా రోడ్లను చూస్తే, ఆశ్చర్యం







**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం- అధికారుల నిర్లక్ష్యం తో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన కోట్లరూపాయాలు అధీకారులు చూస్తు ,పోతుంటే బూడిదలో పోసిన పన్నీరౌతుంది. ప్రజాప్రతినిధుల - ఇంజనీరింగ్ అధికారుల పర్సేంట్ల మూలంగా కాంట్రాక్టు లు అభివృద్ధి పనులను టేండర్ల ద్వారా పనులు దిక్కు ఉంచుకొని రోడ్డు లు,డ్రేనేజీలు కాంట్రాక్టు లు నాణ్యత ప్రమాణాలకు త్రిలోదాకాలు పలుకుతు ఇష్టారాజ్యంగా వేస్తున్నా రోడ్డు లు మూన్నాళ్ళ ముచ్చటగా మారనున్నాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గాంధీనగర్ లో ఆ ప్రాంతంలో రు.48,98 ,792, 48,98,792 లక్షల రూపాయలతో వేసిన రోడ్డు పరిస్థితి చూస్తే,కాని అర్థం కాదు. కాంట్రాక్టు లు రోడ్డులవేసే,ముందు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించి తర్వాత రోడ్డు లు వేయాలి, నిబంధనలకు తుంగలో తొక్కి, కాంట్రాక్టులు ఇష్టారాజ్యంగా వేస్తున్నా రోడ్డు లు విస్తు, పోవాల్సిందే. ఇంజనీరింగ్ అధికారులు -కంట్రాక్టులు కుమ్ము కై ఇష్టారాజ్యంగా రాజ్యామోతున్నారు. మెయిల్, కమీషనర్ చూస్తు, పోతున్నా రాకుంటే అభివృద్ధి పనుల్లో ఏంతో అవినీతి జరుగుతోందో చూస్తే,కాని అర్థం కాదు, ప్రభుత్వం ఇస్తున్నాం నిధులు మాత్రం బూడిదలో కలిసి, పోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పరిస్థితి ని చూసి, తగిన చర్యలు తీసుకోవాల్సినా అవసరం కార్పొరేషన్ చెందిన ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# ఈటల రాజేందర్ ప్రజలకు ప్రేరణ కలిగించే గొప్ప నాయకుడు

- డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది ఈటల రాజేందర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వమే బిజెపి నాయకుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఈటల రాజేందర్ , ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా స్పందించే నాయకుడని, ఆయన ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వేగంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి, ఆర్థిక శాఖ ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రజల మన్ననలు పొందారన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం 24/7 పని చేస్తున్న ఆయన, ప్రతి ఒక్కరిని సమానంగా పరిగణిస్తూ, సహనం సమ న్యాయంతో నిర్ణయాలు తీసుకుంటారన్నారు. అతను వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల కోసం కష్టపడి పనిచేస్తుంటారని, ఈటల రాజేందర్ గారి నాయకత్వం తాత్కాలిక పరిష్కారాలకు కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదం చేస్తుందని . ఆయన పట్ల ప్రజలందరికీ నమ్మకం మరియు విశ్వాసం ఉందని అన్నారు. ఈటల రాజేందర్ చర్యలు ప్రతిభావంతంగా ప్రజలను ప్రేరణ కలిగిస్తూనే ఉంటాయని డా. ఓరుగంటి అన్నారు

# దమ్మాయిగూడ మున్సిపల్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు



**దమ్మాయిగూడ,జనవరి19,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధి లోనీ వివిధ కాలనీలలో ఆదివారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా రూ.2 కోట్ల 41 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. దమ్మాయిగూడ మున్సిపల్ అభివృద్దే ధ్యేయంగా వివిధ వార్డులలో ఈ విధంగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. 14 వ వార్డు లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 13 వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,17 వ వార్డులో రూ.13.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణంతోపాటు భూగర్భ మురికి కాలువ నిర్మాణం,8వ వార్డులో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,భూగర్భ మురికి కాలువ నిర్మాణం,4వ వార్డులో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు తోపాటు భూగర్భ మురికి కాలువ నిర్మాణం,2వ వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.75 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ ఎ.నాగమణి, డి.ఈ.ఈ ఎస్.బాలమురళి, కౌన్సిలర్లు నాను నాయక్, మంగళపూరి వెంకటేష్ ,సంపంన్ బోల్ స్వప్న,వసుపతి రమేష్ గౌడ్, మోర మౌనిక,రామారం శ్రీహరి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్, సపంనబోల్ హరి గౌడ్,మోర నరహరి రెడ్డి, తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ సుఖ్ నగర్ కాలనీలో దాసు ప్యానల్ ఘనవిజయం

### అధ్యక్షుడిగా దాసు విజయం




**నాగారం,జనవరి19,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులోని రాజ్ సుఖ్ నగర్ కాలనీ అసోసియేషన్ కు జరిగిన అధ్యక్షుడి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ప్యానెల్ ని భారీ మెజార్టీతో గెలిపించారు. ఈ సందర్భంగా కాలనీవాసులందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసిన ప్రస్తుత 15వ వార్డు కౌన్సిలర్ వెంకట్ రెడ్డి,సుమిత్ర సురేష్ లకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. మీరు ఇచ్చిన గురుతర భాధ్యతలను మీ అందరి సహకారాలతో ముందుకు నడుస్తూ రాజ్ సుఖ్ నగర్ కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అలాగే కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ తరపున దాసు కు,దాసు ప్యానల్ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# 2025 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** ఎర్రుపాలెం మండలం బనగాండ్లపాడు గ్రామంలో తెలంగాణ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఫోరం 2025 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏంటది ఏంటది ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ రామకృష్ణ తదితరులు

# రైతుల ఆత్మహత్యలపై కేటీఆర్ చేసిన ట్వీట్ పై నిలదీసిన కోటా నీలిమా

### (సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్)



**ఖైరతాబాద్, జనవరి 19 (నవ భూమి ప్రతినిధి)-** తెలంగాణ రైతుల ఆత్మహత్యల విషయంలో కేటీఆర్ మాట్లాడే హక్కు లేదు. ఇది బీఆర్ఎస్ పార్టీ వైఫల్యపు పాలన అందించిన మానవీయ విషాదం. ఆత్మహత్యల గణాంకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం దాచిపెట్టడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసింది. రైతుల కష్టాలు బీఆర్ఎస్ నాయకత్వం తీసుకున్న దృష్టిలేని, ఏకపక్ష నిర్ణయాలతో పెరిగిపోయాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం.%ు%విపరిశీలనతో నడిచే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి భిన్నంగా వ్యవహరించింది. కేవలం ఒక సంవత్సరంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం:1)రైతుల పంట రుణాల మాఫీ కోసం రూ. 21,000 కోట్లు ఖర్చు చేసింది.

2)రైతుల సంక్షేమం కోసం రూ. 54,000 కోట్లు కేటాయించింది.అదనంగా, రైతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు:3) రైతులకు ఎకరానికి రూ. 12,000 నేరుగా, ఏ విధమైన షరతులు లేకుండా అందజేయడం.4)భూమి లేని రైతులు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000.5)రూ. 2 లక్షల వరకు రుణమాఫీ.6)మెరుగైన బియ్యానికి %మీ్రా%తో పాటు క్వింటాల్‌కు రూ. 500 బోనస్.బీఆర్ఎస్ రైతుల పట్ల వారి బాధ్యతారాహిత్యం తేటతెల్లమైంది. కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతుల జీవితాలను మెరుగుపరచడం, నిస్వార్థ సేవ చేయడం మాత్రమే మా లక్ష్యం" ఇది రైతులకు మంచి రోజులు తీసుకువచ్చే కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనం అని డాక్టర్ కోట నీలిమ అన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- పసుపుకు రూ 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలి
- దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ విధించాలి
- అప్పుడే పసుపు రైతుకు సంపూర్ణ ప్రయోజనం లభిస్తుంది
- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలి
- మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరు
- బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేశాను
- త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశాను
- నిజామాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత







**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** నిజామాబాద్: పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. అయితే, క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు.

పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు.

ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటొకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.

పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. "పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్ధతుగా లేఖలు సేకరించాను. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. పార్లమెంటును అనేక సార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేటు మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టాను." అని వివరించారు. బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్ధతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతోందని, దాంతో రైతులు నష్టపోతున్నారని, కాబట్టి దిగుమతులను నియంత్రించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఎంపీ అర్వింద్ కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని, తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారని విమర్శించారు. "ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని అర్వింద్ బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అర్వింద్ అన్నారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే... అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు ? ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు ? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి." అని మండిపడ్డారు.

తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్న విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# పేదల గుడిసెలపై పోలీస్, రెవెన్యూ అధికారుల దాడులు దుర్మార్గం

- మాస్ లైన్ పార్టీ నాయకులు అమలపూడి రాము

**దమ్మపేట జనవరి 19 నవభూమి:** దమ్మపేట మండలంలో మల్లారం కాలనీ వద్ద ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా మొదటి దశ నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ స్థలలను గత 15 రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసాలు నిర్మించుకొని నివసిస్తున్న వారిపై మండల రెవిన్యూ మరియు పోలీసు అధికారులు విచక్షణ రహితంగా దాడులు నిర్వహించటం దుర్మార్గమని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆ డబల్ బెడ్ రూమ్ స్థలాలను పట్టించుకోని రెవెన్యూ అధికారులకు అక్కడ నిరుపేదలు నివాస ఏర్పాటు చేసుకోవడం తోటి గుర్తుకు రావటం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి దౌర్జన్యంగా వారి గుడారాలను తొలగించి దౌర్జన్యం చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. దౌర్జన్యంగా వారి నివాసాలను తొలగించడమే కాకుండా అడ్డుకున్న వారిపై అక్రమంగా పోలీసులు కేసులు పెట్టడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఎప్పుడైనా వెంటనే నిరుపేదలకు స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తోడం దుర్గమ్మ, పండూరి వీరబాబు, అనిల్ కుమార్, పెళ్లూరి జగదీష్, పి శంకర్, గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, కడమంచి నాగవల్లి, దాసరి సుజాత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**కుత్బుల్లాపూర్- జనవరి :(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎల్.ఎన్ రెసిడెన్సీ కాలనీ గాయత్రి నగర్ లో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను,పార్క్ పనులు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ లో పర్యటించి కాలనీ వాసులను సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులను కోరి తదుపరి నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, రాము, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్ గౌడ్,లియకత్, పాపయ్య, సతీష్, శ్రావణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ రూ. 0.71 బిలియన్ల అదనపు విస్తరణను ప్రకటించింది

Standard Capital Markets Limited

**హైదరాబాద్, జనవరి 19 ( నవభూమి) :** నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ( ఎన్బిఎఫ్సి)లో ప్రముఖ ఆటగాడు స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ( బిఎస్ఈ : 511700), డిసెంబర్ 17, 2024న దాని మునుపటి పత్రికా ప్రకటనకు కొనసాగింపుగా, దాని కార్యకలాపాల కోసం ?.0.71 బిలియన్ల అదనపు విస్తరణను ప్రకటించడానికి సంతోషంగా ఉంది, ఇది మునుపటి ?.1.3 బిలియన్ల విస్తరణకు అనుబంధంగా ఉంది. .5 బిలియన్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు (ఎన్సీడి లు) విజయవంతంగా జారీ చేసిన తర్వాత కంపెనీ వ్యూహాత్మక కార్యక్రమాలలో భాగంగా ఈ పెట్టుబడి వచ్చింది. కంపెనీ తన కార్యాచరణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి ?.2.01 బిలియన్లను సమర్థవంతంగా సేకరించి కేటాయించింది. ఈ విస్తరణ యొక్క దృష్టి కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, సామర్థ్యాన్ని పెంచడం మరియు కంపెనీ మొత్తం వృద్ధి పథానికి మద్దతు ఇవ్వడం. స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ యాజమాన్యం ఇలా అన్నారు, “ఈ %చీజణ%ల విజయవంతమైన జారీ మా వ్యాపార నమూనా మరియు వృద్ధి అవకాశాలపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తుంది. మా కార్యకలాపాల కోసం ?. 0.71 బిలియన్లను ఉపయోగించడం అనేది కార్యాచరణ శ్రేష్ఠతను నడిపించడానికి మరియు మా మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేయడానికి మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. మా వాటాదారులు మరియు కస్టమర్లకు దీర్ఘకాలిక విలువను ఉత్పత్తి చేయడంపై మా దృష్టి కొనసాగుతుంది.” కార్యాచరణ మెరుగుదలలతో పాటు, ఎన్ సి డి జారీ నుండి మిగిలిన ఆదాయం విస్తరణ ప్రయత్నాలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు మరియు ఇప్పటికే ఉన్న బాధ్యతల తగ్గింపుతో సహా వివిధ వ్యూహాత్మక కార్యక్రమాలకు కేటాయించబడుతుంది

# అభివృద్ధికి అడ్డుపడటం రాజకీయ విజ్ఞత అనిపించుకోదు

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** ప్రజలకు మంచి పనులు చేయకుండా కాళ్లలో కట్టే పెట్టినట్టు అడ్డుపడటం మంచి రాజకీయ నాయకుడి లక్షణం కాదు. ప్రజల గుండె చప్పుడు విని ప్రజా బడ్జెట్ పెట్టాం రాష్ట్ర పురోభివృద్ధి కోసం 18 గంటలు కష్టపడుతున్నాం 10 ఏళ్లలో రైతు రుణమాఫీని అమలు చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదిలోనే రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపించాం. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం పత్రం లీకేజీ కాకుండా పకడ్బందీగా ఉద్యోగ నియామకాలు తొలి ఏడాదిలోనే 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఎరుపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ఆ రాజకీయం ద్వారా ప్రజలను ఇబ్బంది పెడుతూ అభివృద్ధి జరగకుండా అడ్డుపడాలనే ఆలోచన చేస్తే అది రాజకీయ విజ్ఞత అనిపించుకోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం నరసింహాపురం, బుచ్చిరెడ్డిపాలెం, బనగండ్లపాడు, తక్కెళ్ళపాడు, సకినవీడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎర్రుపాలెం మండలానికి చెందిన బిఆర్ ఎస్ నాయకులు వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చేయకుండా కాళ్లల్లో అడ్డుగా కట్టే పెట్టడం మంచి రాజకీయ నాయకుడి లక్షణం కాదు అని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని ఖర్చు వేసుకుంటూ ప్రజల అవసరాల కోసం పనిచేస్తూ ముందుకు పోతున్నదని వివరించారు. పాదయాత్రలో విన్న ప్రజల గుండె చప్పుడుని అంకెలుగా మార్చి ప్రజల సమస్యలను ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజా బడ్జెట్ ను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి బాటిల్ వేస్తున్నదని తెలిపారు. ప్రజలు ఇచ్చిన పదవులను బాధ్యతగా, సేవగా భావించి రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటల పాటు ప్రజా ప్రభుత్వంలోని పాలకులు కష్టపడుతున్నారని వెల్లడించారు. ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకోవడానికి వెన్నులో భయం పెట్టుకొని బాధ్యతతో ప్రజల అవసరాల కోసం పనిచేస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉంటున్నామని చెప్పారు. పదేళ్లు ధనిక రాష్ట్రాన్ని పరిపాలించిన గత బిఆర్ఎస్ పాలకులు 10 సంవత్సరాల కాలంలో రుణమాఫీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. నాలుగు విడతల్లో అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అసలు అలాగే మిగిలిపోయిందని వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలలో చేయలేని రుణ మాఫీని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం ఏడాదిలోనే రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీకి 22 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా బిఆర్ఎస్ ఎగ్గొట్టిన డబ్బులను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఒకే రోజు రూ.7,624 కోట్లు జమ చేసిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఈనెల 26 నుంచి ఇస్తున్నామని ఇస్తున్నామని, రూ.8400 కోట్ల రూపాయలు రైతు భరోసా డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నట్టు ప్రకటించారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12వేల రూపాయలు ఇస్తామని, ఈనెల 26 తర్వాత మొదటి విడత ఇన్స్టాల్మెంట్ డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తామని వెల్లడించారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున రైతులకు బోనస్ చెల్లిస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి డైట్ చార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే.., విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా ఆలోచించి 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో పాటు 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు బడ్జెట్లో రూ.5వేల కోట్లు కేటాయించి పాఠశాలల నిర్మాణాలకు పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు.రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా గత పాలకులు గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజాప్రతి అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని ఏడాదికి 20 వేల కోట్లు, ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా మహిళలకు రుణాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ప్రవేశపెట్టిన వ్యవసాయ ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని, రాష్ట్రంలోని 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయ పంపుసెట్ల ద్వారా రైతులకు అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించి ఏడాదికి 11 వేల కోట్ల రూపాయలను రైతుల పక్షాన డిస్కములకు ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల రూ. 148.5 కోట్లు చెల్లిస్తున్నదని, ఇప్పటి వరకు విద్యుత్ శాఖకు రూ. 1485 కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. గత పాలకుల మాధిరిగా విలాసాలకు, అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టమన్నారు. సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రతి ఒక్కరికి పంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత పాలకుల మాదిరిగా నాలుగు గోడల మధ్యలో కూర్చొని మా అభిప్రాయాలను బలవంతంగా ప్రజలపైన రుద్దమని తెలిపారు. ప్రజల మధ్యనే నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలు కడుతున్న పనుల ద్వారా వస్తున్న ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన ఖర్చులను ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసే విధంగా చాటి చెప్తామని చెప్పారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కూడా గ్రామసభల్లోనే జరుగుతుందని ఇందులో ఎలాంటి అపోహలు అనుమానాలు ప్రజలు పెట్టుకోవద్దని సూచించారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్‌కు 146వ పూలమాలలు

■ **ఆర్‌జీకెలో నిర్మాణం చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ పేరును పెట్టాలి: శంకర్**

**దమ్మాయిగూడ, జనవరి19, (నవభూమి న్యూస్):** జ్ఞానానికి ప్రతీక ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఘంటాపథంగా ప్రపంచ దేశాలు కొనియాడుతున్న ఈ సమయంలో భారత దేశానికే ఒక గొప్ప లిఖిత రాజ్యాంగాన్ని లిఖించిన మేధావి భారతరత్న డాక్టర్ అంబేద్కర్. భారత రాజ్యాంగ లోని విధి విధానాలు పాటిస్తూ ప్రభుత్వాలు నడిపిస్తూ ప్రజలకు ఏం కావాలో ఆనాడే ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు రిజర్వేషన్ రూపంలో రాజ్యాంగంలో పేర్కొనారు. అందుకే అంబేద్కర్ అందరి వారు.. కొందరివాడు కాదు.. అనే నినాదంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ లో మాల కుల సభ్యుల ఏర్పాటుచేసుకున్న రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జ్ఞానానికి ప్రతీక గా వారం వారం పూలహారం కార్యక్రమాన్ని నిరంతరంగా మొక్కవోని దీక్షతో మాల కుల సభ్యుల నిర్వహిస్తున్న 146వ పూలమాలల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత బిడ్డ,కార్మిక నాయకుడు శంకర్ హాజరై ఆ మహనీయునికి ఘనంగా పూలమాలలు సమర్పించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూల మాలకు నన్ను ఆహ్వానించిన రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం కుల సభ్యులకు ప్రతేక ధన్యవాదాలు తెలుపుకుంటూ.. పెద్దలు, రాజకీయ నాయకులు ఆలోచించి రాజీవ్ గృహకల్ప కాలనీ లో ప్రభుత్వ పరంగా నిర్మాణం చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని కోరారు. లేని ఎడలా తానే దీక్షకు దిగుతానని ప్రకటించారు. అలాగే కార్మికుల హక్కుల కోసం పదహారు గంటల నుంచి పద్దెనిమి గంటలకు పైగా ఫ్యాక్టీరిలో,గనుల్లో పని చేస్తున్న పరిస్థితులను చూసి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి ఎనిమిది గంటల పని వేళలను కోసం ఆలోచన చేసిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాయి బాబా, కోశాధికారి చెన్నయ్య,మాజీ అధ్యక్షురాలు రూప, చంద్రమౌళి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది జగదిరిగుట్ట పోలాల బస్తి శ్రీ మల్లికార్జున కళ్యాణం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ ఉత్సవంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ పొలాల బస్తి మల్లికార్జున్ దేవాలయం కమిటీ ఐక్యంగా ఉండి చక్కటి దేవాలయం నిర్మించి భగవంతుని ప్రజలకు అందించినందుకు అభినందనలు తెలియజేశారు శ్రీ మల్లికార్జున ఆశీస్సులు అందరిపై ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటుందని ప్రజలందరూ దేవుని దయవలన సుఖశాంతులతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇవ్వలే కమిటీ మెంబర్స్ సుజిత్ దినేష్ రాకేష్ కృష్ణ మధు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మేడ్చల్ జిల్లా మహిళా కార్యదర్శి కోటేశ్వరమ్మను సన్మానించిన కొలను హనుమంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా సెక్రటరీగా కోటేశ్వరమ్మ ఎన్నిక అయిన సందర్భంగా బాచుపల్లి లోని కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని ఎం ఎం సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆ శిష్యులు తీసుకోవడం జరిగింది. కే హెచ్ ఆర్, కె ఎస్ ఆర్ , రాజశేఖర్ రెడ్డి అభినందించి శాలువాద సత్కరించి ఇంకా మంచి స్థాయికి వెళ్లాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లీడర్ మేడ్చల్ మల్కాజ్గిరి కొలన్ బాల్ రెడ్డి, మౌలేశ్వరరావు, రమయోగా టీచర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## వ్యవస్థలను నాశనం చేసిన సిఎం రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** కేసీఆర్ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు, పుష్కలంగా నీటి సరఫరా, శాంతిభద్రతలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేయగా, రేవంత్ ఆ వ్యవస్థలన్నింటినీ నాశనం చేశాడు. అసెంబ్లీ వేదికగా రాష్ట్రాన్ని క్యాన్సర్ పేషంట్‌తో పోల్చిన రేవంత్ వ్యాఖ్యలను ప్రజలు మర్చిపోలేరు. ఒక చర్చా వేదికలో ప్రభుత్వ నిర్ణయాల వల్ల సంస్థకు నష్టం కలిగిందని ఆ సంస్థ ప్రతినిధి అన్నాడని విలేఖరి అనగా, ఆ సంస్థ ప్రతినిధిని అరెస్టు చేయమని ఆదేశించానని చెప్పిన రేవంత్ వంటి వ్యక్తిని ఎవరు నమ్ముతారు.ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ, 100 రోజుల్లో 6 గ్యారంటీల అమలు వంటి మోసాలు ఎలా జరిగాయో, పెట్టుబడుల వాగ్దానాలు కూడా అంతే.అన్నారు.

## ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా?

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి-** ప్రజాపాలన దరఖాస్తులకు కూడా రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం. మీ సేవా దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాం. పెరిగిన ద్రవ్యోల్బణం ఆధారంగా రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి పెంచాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం. ప్రజలను మోసం చేయాలని చూసిన ప్రతిసారి, మేము మిమ్మల్ని ప్రశ్నిస్తుంటాం, నిలదీస్తూనే ఉంటాం. - మాజీ మంత్రి హరీష్ రావు పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదు. కుల గణన దరఖాస్తులతోపాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం, ఇది తుది జాబితా కాదని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి చెప్పించడం బిఆర్ఎస్ విజయం. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నాం. కెసిఆర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి



మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారు. దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కేసీఆర్ ప్రభుత్వం కల్పించింది. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితి తోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని తెలంగాణ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నాం. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్ప ఆదాయ వర్గాలు, పెదాలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేస్తున్నాం. పల్లెల్లో అయినా పట్టణంలో అయినా కూలీ ఎక్కడైనా నిరుపేదే. కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరుతున్నాం.నిరుపేదలకు ఆసరాగా ఉండే రేషన్ కార్డు జారీ ప్రక్రియలో ప్రభుత్వం కోతలు విధించడం సరికాదని హితవు పలుకుతున్నాం

## అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

■ భవన నిర్మాణానికి సహకారం





**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ లో ని లూయిస్ బ్రెయిలీ భవనం లో అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 216 జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నెంబర్ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ సంఘ సభ్యులు కోరినట్టుగా ఈ భవనం పై బ్ర అంతస్తుకు పూర్తి సహకారాలు అందిస్తానన్నారు. సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కార్పొరేటర్ రావుల శేషగిరి కార్పొరేటర్ భరత్ సింహారెడ్డి బిజెపి నాయకులు మల్లారెడ్డి కంది శ్రీరాములు ఫిషింగ్ కార్పొరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి చైర్మన్ మన్నెం రాజు చైర్మన్ ఆఫ్ సేవ్ ట్రస్ట్ఆర్కే పూడి రఘు విన్నర్ ఫౌండేషన్ అధ్యక్షులుజీవరత్నం సంఘం ద్వారా 250 మంది అందులో దివ్యాంగులకు దుప్పట్లను అందించడం జరిగినదిఏఐసిబి వైస్ ప్రెసిడెంట్బుక్కారావు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ద బ్లైండ్ అధ్యక్షులు మనోహర్ వి సి వీర రాఘవ ,నార్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ద బ్లైండ్ సంఘ సభ్యులు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేట్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలను తప్పుదోవ పట్టించే తలసాని మాటలను ఖండించిన డివిజన్ కాంగ్రెస్ నేతలు





**ఖైరతాబాద్, జనవరి 18( నవభూమి ప్రతినిధి)-** సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్త అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, ఈ సమస్యలు చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నాయనీ డివిజన్ ఎస్.సి.సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ మీడియా ప్రెస్ మీట్ లో అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2021 మరియు 2023లో రెండు సార్లు నిధులు అప్పటి బీఅరెస్ ప్రభుత్వ అధ్వర్యంలో కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో శిలాఫలకం సైతం ఆర్భాటంగా ఏర్పాటుచేసుకున్నారుగానీ పనులనుమాత్రం గాలికొదిలేసారని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంతకుముందే రోడ్ల డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినపుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కాంట్రాక్టర్ పనులను ఇప్పటివరకు ప్రారంభించలేదు అని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం.ఎల్.ఏ.కి ఉన్న అశ్రద్ధ మరియు నియోజకవర్గం మీద నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది అని రమేష్ అన్నారు.మరొక నాయకుడు డా.శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైపులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విపడేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలుగజేసారని అన్నారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపిస్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదు అని తెలిపారు.ఈ ప్రెస్ మీట్ లో పి. చంద్రశేఖర్, పందు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, కృపాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

## కాలనీ మధ్యలో నుంచి వేస్తున్న హై టెన్షన్ వైర్ల పనులను నిలుపుదల చేయించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి కాలనీలో నివాసాలకు ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ వైర్ల పనులను డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ఆదివారం నిలుపుదల చేయించారు. స్థానిక కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఇక్కడి కాలనీలో ఆదివారం పర్యటించి కాలనీ వాసులకు ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ వైర్ల నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులతో చర్చించి నిలుపుదల చేయించారు. మెయిన్ రోడ్డు పైన చెత్త పేరుకు పోవడంతో సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే తొలగింపు చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు రాజేందర్, పిచ్చయ్య, సుజాత, లక్ష్మి, వినోద్, మురళి, నందు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటన



**హైదరాబాద్, జనవరి19, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటన వివరాలు, ఉదయం 9:30 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరుతారు, ఉదయం 10 గంటలకు, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులతో కలిసి పాల్గొంటారు.

## పటాన్ చేరులో బిజెపి మహిళా మోర్చ మాజీ అధ్యక్షులు దిశా కమిటీ మెంబర్ కొల్లోల సుజాత మనమడు, యువన్ రాజ్ నామకరణ వేడుక



**ఖైరతాబాద్, జనవరి 19 (నవభూమి ప్రతినిధి)-** పటాన్ చేరు లో బిజెపి మహిళా మోర్చ మాజీ అధ్యక్షులు %ు% దిశా కమిటీ మెంబర్ కొల్లోల సుజాత మన్మాడుని, యువన్ రాజ్ నామకరణ వేడుకలో పాల్గొన్నారు బైండ్ల కుమార్ టెలికం బోర్డు మెంబర్, బిజెపి జిల్లా కార్యదర్శి గిద్దరాజు స్టేట్ కౌన్సిల్ మెంబర్, అంగడి బాలరాజు బిజెపి గిరిజన మూర్చ, తెలలాపూర్ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిజెపి నాయకులు సరస్వతి శిరీష జ్యోతి రజిని తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నృత్య మండలి సభ్యురాలు

# కుమారి మౌళిక బొల్లినాడికి సన్మానం





**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి యునెస్కో అంతర్జాతీయ నృత్యం మండలి సభ్యురాలు కుమారి మౌళిక బొల్లినాడి కి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం ఉదయం 11 గంటలకు షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సన్మాన గ్రహీత మౌళిక బొల్లినాడి హైదరాబాదులో సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి కలలను ప్రోత్సహించే తెలుగు కుటుంబం నుండి వచ్చిన ఆమె శాస్త్రీయ సంగీతం వింటూ పెరిగారు శ్రీ పసుమర్తి వెంకటేశ్వర శర్మ చంద్రశేఖర్ రాపర్ల విద్యార్థి ఈ యువ నర్తకి భారత దేశంలో యూఎస్ఏ అంతట వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ ఆమె ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని నృత్య రూపాలకు అధికారిక గొడుగు అయినా యునెస్కో అంతర్జాతీయ నృత్య మండలిలో సభ్యురాలిగా ఎదిగినందుకు మనమెంతో గర్వపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత కూచిపూడి నృత్య కళాకారుని మౌళిక బొల్లినాడి మాట్లాడుతూ నాకు మూడు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు మా అమ్మ నా నృత్య నైపుణ్యాలను గుర్తించి మన దేశ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అపారమైన గౌరవంతో నన్ను కూచిపూడి నృత్య సాధన చేసేలా ప్రోత్సహించడం జరిగింది. నేను చాలా చిన్న వయసులోనే ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాను నేను చదువుతోపాటు కూచిపూడి నృత్యం పై మక్కువ కొనసాగించాను చదువుతోపాటు కలలు కూడా అభ్యసించమని మా అమ్మ నన్ను ఎంతగానో ప్రోత్సహించేది కలలు నేర్చుకోవడం జీవితంలో గౌరవం సంస్కృతి, స్వచ్ఛతను నేర్పుతుందని ఆమె నమ్మింది నా గురువు శ్రీ పసుమర్తి వెంకటేశ్వర శర్మ చంద్రశేఖర్ రాపర్ల కూడా నాకు మార్గదర్శకత్వం చేశారు కూచిపూడిలో 8 సంవత్సరాలకు పైగా శిక్షణ పొందిన తర్వాత నేను ఇంజనీరింగ్ లో చదివేటప్పుడు పిల్లలకు నృత్య తరగతులు నేర్పడం ప్రారంభించాను నా బోధన లోనే నేను కళారూపం యొక్క లోతును అర్థం చేసుకున్నాను శిక్షణలో నా భంగిమలను సరి చేసుకోవడానికి నా డాన్స్ క్లాస్మేట్స్ నాకు సహాయం చేశారు ఐఐటి హైదరాబాదు యొక్క క్లాసికల్ సోలో నృత్యాంజలి పోటీలు 2017లో పాల్గొనడం మరియు గీతా గణేషన్ మేడం అందించిన రన్నర్ ఆఫ్ అవార్డును గెలుచుకోవడం భారత దేశంలో నా చెప్పుకోదగ్గ విజయం నేను గ్రాడియేషన్ పూర్తిచేసిన తరువాత మాస్టర్ డిగ్రీని అభ్యసించడానికి యూఎస్ఏ కి వెళ్లాను డాన్స్ వైపు నా అంతర్జాతీయ ప్రయాణం అప్పుడే ప్రారంభమైంది నా ప్రయాణాన్ని కొనసాగిస్తూ నాకు డాన్స్ కొనసాగించడం అంత తేలికైన మార్గం కాదు ప్రత్యేకించి మనం వేరే దేశం వెళ్లినప్పుడు యూఎస్ఏ లో మనల్ని మనం గుర్తింపు పొందుతూ ప్రదర్శనలు చేయడానికి అపారమైన కృషి చేయవలసిన అవసరం కావాలి ఆ కృషికి తోడ్పాటుగా నా గురువు సహకారంతో నేను డెన్వర్లోని లయ డాన్స్ అకాడమీలో చేరి కూచిపూడిని కొనసాగించాను నేను డెన్వినర్ వివిధ ఫ్లాట్ ఫామ్ లలో అకాడమీ ద్వారా ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాను నేను భవిష్యత్తులో నా సొంత డ్యాన్స్ అకాడమీ ని ప్రారంభించి పేద మధ్యతరగతి పిల్లలకు కూచిపూడిని నేర్పించడం ద్వారా ఈ కళారూపం యొక్క వారసత్వాన్ని కొనసాగించాలనుకుంటున్నాను మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన తీసుకురావాలనుకునే పిల్లల కోసం ఒక వేదిక ఏర్పాటు చేయాలనుకుంటున్నాను నేను ఐడీసీలో భాగం కావడానికి ఆమోదం పొందుతానని అనుకోలేదు కౌన్సిల్లో పాల్గొనడానికి మీరు ప్రసిద్ధి చెందిన వారి నుండి రికమండేషన్ కలిగి ఉండాలనీ చాలామంది చెప్పారు అయినా నేను సొంతంగా చేయగలనా అని అనుకున్నాను అయినా నేను నా డాన్స్ ప్రోగ్రాములు ప్రదర్శించడం ద్వారా ఐడీసీకి దరఖాస్తు చేశాను సమీక్ష ప్రక్రియ తర్వాత వారు నాకు ఆమోదం అందించారు నా 27వ పుట్టినరోజున ఐడిసి సభ్యత్వాన్ని పొందాను మరియు ఇది నా జీవితంలో నాకు ఉత్తమ పుట్టినరోజు బహుమతి గా నేను చాలా సంతోషపడ్డాను ఇది ప్రపంచ స్థాయిలో మనల్ని మన నృత్యాన్ని నిరూపించుకోవడానికి ఉపయోగపడింది అని అన్నారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఐటియు డివైఎఫ్ఐ మహిళా సంఘం వాళ్లందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆది నాగరాజు, భాష శ్రీనివాస్, సైదులు తిమ్మప్ప, స్నేహసింగ్, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తున్న రైతులను పోలీసులతో

# కొట్టించిన కేటీఆర్ రైతుల కోసం మాట్లాడడం విడ్డూరం

- సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ పథకాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసింది మీ పాలనలోనే కదా
- సూటిగా ప్రశ్నించిన సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ



**హైదరాబాద్ 19 జనవరి ( నవభూమి):** ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్న ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పోలీసులతో తరిమి కొట్టించిన కేటీఆర్ నేడు అదే రైతు కుటుంబాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ విమర్శించారు. అదే రైతుల కోసం కేటీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని డా. కోట నీలిమ ఎద్దేవ చేశారు. పదేళ్ల పాలనలో ఏనాడు ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించని కేటీఆర్, రైతులకు మేలు చేస్తున్న కాంగ్రెస్ ను చూసి ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్ర ఖజానాను రూ 6.8 లక్షల కోట్ల అప్పుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కానుకగా ఇచ్చినా... సీఎం రేవంత్ అన్న రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. నేటి రైతు ఆత్మహత్యలు మాజీ సీఎం కెసిఆర్ దుష్ట పాలన ఫలితమే అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలనలో రైతు పంట రుణాల మాఫీ కోసం రూ. 21,000 కోట్లు ఖర్చు చేసింది. వారి సంక్షేమం కోసం రూ. 54,000 కోట్లు కేటాయించిందని డా. కోట నీలిమ వివరించారు. అదనంగా, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను మీడియాతో పంచుకున్నారు. రైతులకు ఎకరానికి రూ. 12,000 నేరుగా, ఏ విధమైన షరతులు లేకుండా అందజేయడం. భూమి లేని రైతులు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ ఇస్తున్నామని, మెరుగైన బియ్యానికి ఎంఎస్పి తో పాటు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందజేస్తున్నామని తెలియజేశారు. బీఆర్ఎస్ రైతుల పట్ల వారి బాధ్యతారాహిత్యం తేటతెల్లమైంది. కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతుల జీవితాలను మెరుగుపరచడం, నిస్వార్థ సేవ చేయడం మాత్రమే మా లక్ష్యం" అని ఆమె పేర్కొన్నారు. ఇది రైతులకు మంచి రోజులు తీసుకువచ్చే కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనం అని డాక్టర్ కోట నీలిమ తెలియజేశారు.

# మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- జనవరి 19:(నవభూమి-ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ పొలాల బస్తిలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.కన్నుల పండుగగా జరిగిన మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు నా అభినందనలు, స్వామివారి చల్లని కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు జైహింద్, పాపులు గౌడ్, నరసింహ, జయకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్, ఉపాధ్యక్షులు రాజు, ట్రెజరర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు

# నిఘా నేత్రాల ఏర్పాటుతో భద్రత పాటు నేరాల నియంత్రణ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి-ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలోభద్రతనుపెంపొందించడంతోపాటు నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలా నగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్సై రాం నారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ మహిళా నాయకురాలు రాణి, నాయకులు ఓంకార్, మురుగేష్, ఓంకార్, కరణ్, బాలకృష్ణ, సీతారాం తదితరులు పాల్గొన్నారు.





## నేడు దేవరయాంజాల్ దేవస్థానం నూతన చైర్మన్‌గా

# పెండం లక్ష్మినారాయణ (నాని) ప్రమాణస్వీకారం

- ప్రమాణస్వీకారం చేయనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు
- ముఖ్య అతిధులుగా హాజరు కానున్న పలువురు నేతలు
- విజయవంతం చేయాలని కోరిన లక్ష్మినారాయణ (నాని)





**శామీర్‌పేట, జనవరి 19 (నవభూమి ప్రతినిధి) :** దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా పెండం లక్ష్మినారాయణ (నాని) ప్రమాణస్వీకారం చేయనున్నారు. శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ గ్రామంలోని అతి పురాతన, కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై వెలిసిన చతుర్భుజ రామచంద్ర మూర్తి ఆలయ నూతన కమిటీ సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్తులు, నాయకులు, సన్నిహితులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని నాని కోరారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా పెండం లక్ష్మినారాయణ (నాని), సభ్యులుగా ఎల్లంకి భారతి, నానిగళ్ళ హరి గోపాల్, వలందాస్ మురళి గౌడ్, గుడిసేని హరికృష్ణ, భీమిడి నీలం సంజీవరెడ్డి, తూముకుంట జగదీష్, ఎక్స్-అఫీషియో మెంబర్ గా ఆలయ ప్రధాన అర్చకులు కందల సీతారామ చారి ప్రమాణస్వీకారం చేయనున్నారు

## బన్సీలాల్ పేట్ రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తం ఇది

# ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ నిర్వాకం

- ఆరోపించిన డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ 19 జనవరి ( నవభూమి):** సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన బన్సీలాల్ పేట్ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్త అధ్వాన్నంగా, దయనీయస్థితిలో ఉన్నాయనీ, ఈ సమస్యలు చాలా సంవత్సరాలుగా యధాతధంగా కొనసాగుతున్నాయనీ డివిజన్ ఎస్.సి.సెల్ చైర్మెన్ జి.ఎల్.రమేష్ మీడియా సమావేశంలో వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2021, 2023లో అప్పటి బీఅరెస్ ప్రభుత్వ అధ్వర్యంలో రెండు సార్లు నిధులు కేటాయించుకుని రోడ్లు, డ్రైనేజీల మరమ్మత్తులకై బోయిగూడలో శిలాఫలకం సైతం ఆర్భాటంగా వేయించారు. కానీ పనులను మాత్రం గాలికొదిలేసారని జి ఎల్ రమేష్ పేర్కొన్నారు.ఇంతకుముందే రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ కోసం నిధులు ఆమోదించబడినపుడు ఎందుకు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే, కాంట్రాక్టర్ పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇది ప్రజల పట్ల ఎం.ఎల్.ఏ.కి ఉన్న నిర్లక్ష్యం చిన్నచూపని పేర్కొన్నారు. ఇది నియోజకవర్గం పై ఆయన నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని రమేష్ ఆరోపించారు. మరొక నాయకుడు డా.శివకుమార్ లాల్ మాట్లాడుతూ పనులేవో మొదలుపెట్టినట్లు డ్రైనేజీ పైపులవీ వేయకుండా అస్తవ్యస్తంగా తవ్విపడేసి మరింత అధ్వాన్నస్థితికి చేర్చి డివిజన్ ప్రజలకు మరింత అసౌకర్యాన్ని కలుగజేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఅరెస్ నాయకులు బడ్జెట్ పై మాత్రమే ఆసక్తి చూపిస్తారు కానీ ప్రజల సమస్యల పరిష్కారం మీద కాదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పి. చంద్రశేఖర్, పండు గౌడ్, కృష్ణ ముదిరాజ్, అబ్దుల్ కలీమ్, కె.ఎల్.శ్రవణ్, శ్రీ హరి, కృపాప్రసాద్, హరి, సునీల్, మహేశ్, విశాల్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొని ఈ సమస్యలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# ఫ్లెక్సీలు కట్టి నాయకులై పోదామనుకుంటున్నారు



**కొత్తగూడెం జనవరి 19 నవభూమి ప్రతినిధి::** కొత్తగూడెంలో పెరిగిపోతున్న ఫ్లెక్సీల సంస్కృతిని అదుపు చేయాలని, మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. కొత్తగూడెం క్లబ్లో ఆదివారం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఫ్లెక్సీ ల గురించి ఎస్పీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజాసేవలో లేకున్నా కొందరు యువకులు కొందరు రౌడీషీటర్లు షార్ట్ కట్ లో నాయకులుగా ఎదిగేందుకు ఫ్లెక్సీలను మంచి మార్గంగా ఎంచుకున్నట్లు కనిపిస్తుందని ఎస్పీ ఎద్దేవా చేశారు. తెల్లటి వస్త్రాలు ధరించి, ఫ్లెక్సీ కోసం మంచి ఫోజు ఇచ్చి పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్లలో నాలుగు సార్లు ఫ్లెక్సీలు కట్టి కొందరు లీడర్లు అయిపోదామనుకుంటున్నారని, అలాగే కొందరు రౌడీషీటర్లు సైతం ఇదే మార్గంలో ఫ్లెక్సీలు కడుతున్నారని దీనికి ఫుల్స్టాప్ పెట్టాలని ఎస్పీ కోరారు. సమావేశంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ను ఉద్దేశించి మీరు వీటికి ఏమైనా అనుమతులు ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. లేదని ఆయన సమాధానం ఇచ్చారు. దీనిపై మీపై బాగా ఒత్తిడి ఉందేమో అన్నారు. ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని కొన్నిచోట్ల ప్రధాన కూడళ్లలో, టర్నింగ్ పాయింట్లలో ఫ్లెక్సీలు కడుతున్నారని, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్ని రాజకీయ పార్టీలు దీనిపై దృష్టి పెట్టి ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని ప్రజాసేవ చేయకున్నా నాయకులు అయిపోదాం అనుకునే వారిని అడ్డుకోకపోతే నిజమైన నాయకులకి ఇబ్బంది ఉండొచ్చాన్నారు.సమావేశంలో పెద్ద ఎత్తున హర్షద్వానాలో మిన్ను ముట్టాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీలో సంస్కృతికి అడ్డుకట్ట వేస్తారో లేదో, పట్టణంలో అడ్డగోలుగా వెలిసే ఫ్లెక్సీలను తొలగిస్తారో లేదో వేచి చూడాలి. ఎవరైనా అయితే ఎవరైనా ముఖ్య నాయకుల వచ్చినప్పుడు ఫ్లెక్సీలు కట్టడం సర్వసాధారణమని వాటిని ఒక రోజులో కార్యక్రమం అనంతరం తొలగించే అవకాశం ఉంటుందని ఎస్పీ అన్నారు. కానీ రౌడీషీటర్లు లేదా కొందరు జులాయిలు ఫ్లెక్సీలు కట్టి లీడర్లు అయిపోదాం అనుకుంటే పోలీస్ శాఖ కూడా తనదైన శైలిలో స్పందిస్తుందించే అవకాశం ఉంది

## చిత్తారమ్మ దేవి అనుగ్రహం ప్రజలపై ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామవరం లోని జరుగుచున్న శ్రీ చిత్తారమ్మ దేవి మహా జాతరలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శ్రీ చిత్తారమ్మ దేవి అనుగ్రహం ఎన్ ఎం సి ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆధ్వర్యంలో కేటీఆర్‌తో భేటీ

**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** ఈ రోజు నంది నగర్ నివాసంలో మాజీ మంత్రి వర్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కెటిఆర్ గారిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆధ్వర్యంలో కలువడం జరిగింది



## కోర్కెలు తీర్చే కొంగు బంగారం

# చిత్తరమ్మ దేవి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

■ **ఎంపి ఈటేల రాజేందర్**

**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని గాజులరామారం గ్రామంలో వెలిచిన శ్రీశ్రీశ్రీ చిత్తరమ్మ దేవి 50వ వార్షికోత్సవ జాతర సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గాజులరామారాం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఎంపిఈటల మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ బోనాలతో పోతరాజుల నృత్యాలతో అల్లరిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మరింత ఉత్సాహంతో నిర్వహించాలని కన్నులకు పండుగగా కనిపించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్ మల్లారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కేశవ్ యాదవ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దివాకర్ , సీనియర్ నాయకులు ఎంఎస్ వాసు జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిత్తారమ్మ దేవస్థానంలో మూల మంత్రజపము, దేవతాహోమాలు, పూర్ణాహుతిలో కుటుంబ సమేతంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంపరిధిలోనిగాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి మూలమంత్ర జపము, దేవతహోమాలు, పూర్ణాహుతి పూజలో పాల్గొన్నారు..అనంతరం వారు వేద పండితుల అర్చనల మధ్య శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. చిత్తారమ్మ దేవి 50వ స్వర్ణోత్సవాల జాతరలో భక్తులు అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో చిత్తారమ్మ దేవి జాతర రాష్ట్రం నలుమూలల తెలిసేలా ప్రయత్నం చేస్తానన్నారు. చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈరోజు 125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ ,రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజె హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

చిత్తారమ్మ అమ్మవారి సేవలో సంక్షేమ నేత, కుత్బుల్లాపూర్ కెపి.వివేకానంద్ చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోరిన కోరికలు నెరవేరుస్తూ కొలిచిన వారి కొంగుబంగారంగా భక్తులచే పూజలు పూజలందుకుంటున్న చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. భక్తులకు ఎటువంటి జాతరను ప్రతి సంవత్సరంలాగే విజయవంతం చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

















# చిత్తారమ్మదేవి జాతరకు పోటెత్తిన భక్తులు

## భక్తులను ఆకుట్టకున్న అమ్మవారి భోజనాలు,పోతురాజులో నృత్యాలు

**కుత్బుల్లాపూర్ - జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** గాజులరామరం చిత్తా రొమ్ము దేవి జాతరకు భక్తులు పోటెత్తారు. అమ్మవారి బోనాలు ,తంబ్రాలు, అమ్మవారి కి బోనాలు,చిత్తా రొమ్ము దేవి ని ఊరేగింపు పోతురాజు లో నృత్యాలు, శివస్తులపూనకాలు భక్తులను ఏంతో అనుకుంటున్నాయి. అమ్మవారికి మ్యాకలు,కోళ్లను భక్తులు బలిఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటీ ఇబ్బందులు రాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.జాతర సంబంధింగా బస్సులు, దిచక్ర వాహనాలను దారి మళ్లించారు. జాతరకు సంధర్బంగా వివిధ జిల్లాలు,నగర్ శివారు ప్రాంతాల్లో నుంచి తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పిల్లపాపలను చల్లగా చూడాలని అమ్మవారవేడుకున్నారు . అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి ఈటేల రాజేందర్, ఎమ్మేల్యే వివేక్,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ ఇన్ చార్జీ కొలను హనుమంత్ రెడ్డి,, తదితరులు ఉన్నారు











# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి
- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి–** ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.

ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్షల్లో సీజీపీఏ విధానాన్ని కొనసాగించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూధన్ విజ్ఞప్తి
- విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వము వెంటనే స్పందించాలి

**హైదరాబాద్, జనవరి 19, నవభూమి న్యూస్:** సీజీపీఏ విధానం విద్యార్థులపై మార్కుల ఒత్తిడిని తగ్గించి, భావనాపరమైన విద్యను మరియు నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహించిందని సిజిపిఏ విధానాన్ని ప్రభుత్వం కొనసాగించాలని ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పీ. రాఘవేంద్ర రెడ్డిలు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి సమర్పించిన వినతిపత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు నెం. 13629/2012 లో హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సీజీపీఏ విధానాన్ని తీసుకురావడం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గిందని చెప్పారు. మార్కుల ప్రాతిపదికన మారడం వల్ల విద్యార్థుల్లో మళ్లీ ఆందోళన... మరియు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. సమగ్రమైన మూల్యాంకనం సీజీపీఏ విధానం ప్రాజెక్టులు, అసైన్మెంట్‌లు మరియు తరగతి ప్రవేశాల ద్వారా విద్యార్థులను సమగ్రంగా ఆహ్వానిస్తుందన్నారు. ఈ విధానం తొలగించడం విద్యార్థుల విభిన్న సామర్థ్యాలను గుర్తించడంలో పరిమితులను కలిగిస్తుందన్నారు ప్రతి విద్యార్థికి అనువుగా గ్రేడింగ్ విధానం సాధారణ మరియు సగటు కంటే తక్కువ మేధావులైన విద్యార్థులకు కూడా ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ఇది మార్కుల ప్రాతిపదికన వారిని నిరుత్సాహపరచకుండా, మెరుగుపరుచుకునే అవకాశాన్ని కల్పిస్తుందనీ తెలిపారు. 28.11.2024న విడుదలైన మెమో నెం. 14572/ 1/2022ను ఉపసంహరించుకోవాలని మరియు భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం సీజిపిఏ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముందుగా మార్కుల ప్రాతిపదికన రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించే అనారోగ్యకరమైన విధానాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు అమలు చేసేవి. ఇది విద్యా సంస్థల మధ్య పోటీని ప్రోత్సహించడంతోపాటు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని కలిగించిందన్నారు. అప్పటి ప్రభుత్వం ఈ పరిస్థితిని గమనించి, జివోఆర్?టి నెం. 592 మరియు జివో. నెం. 419ని విడుదల చేసి, ఎస్.ఎస్.సీ పబ్లిక్ పరీక్షలలో మార్కుల స్థానంలో సీబీఎస్ఈ మోడల్ ప్రకారం సీజీపీఏ విధానాన్ని అమలు చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నెం. 13629/2012లో ఎస్.%వం%. సీ పబ్లిక్ పరీక్షలలో సీజీపీఏ విధానాన్ని అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిందనీ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 28.11.2024న మెమో నెం. 14572, 1/2022 ద్వారా విధానాన్ని తొలగించి, మార్కుల ప్రాతిపదికన మళ్లీ వెళ్ళేందుకు నిర్ణయం ప్రకటించిందన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ఈ నిర్ణయానికి సంబంధించి విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడాన్ని సమర్థించినప్పటికీ, విద్యార్థుల మానసిక శ్రేయస్సు మరియు సమగ్ర అభివృద్ధి దృష్ట్యా విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. సిజిపిఏ విధానం వల్ల విద్యార్థుల మానసిక శ్రేయస్సు మరియు విద్యా ప్రాముఖ్యతను పెంపొందించడానికి ప్రభుత్వం పట్ల సహకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**హైదరాబాద్, జనవరి 19, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన డెడ్ బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రేపు ఉదయం పోస్ట్ మార్టం అనంతరం భౌతిక కాయాన్ని వెంగళ రావు నగర్ లోని అతను నివాసం ఉంటున్న ఇంటికి తీసుకువెళ్ళి అక్కడి నుంచి అతని స్వస్థలం ఏపీలోని నరసరావుపేట దగ్గర జొన్నలగడ్డకు తీసుకువెళతారు. రమేష్ ప్రస్తుతం యూసుఫ్ గూడ ఏరియా ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో దాదాపు 12 ఏళ్ళ పాటు ఈనాడులో బేగంపేట ఏరియా రిపోర్టర్‌గా పనిచేశారు. రమేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు.ఆయన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు కూడా. రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. – మామిడి సోమయ్య, రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్.

## చిత్తారమ్మదేవి నుంచి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన: రావుల శేషగిరి



**నవభూమి/కుత్బుల్లాపూర్–** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజుల రామారం శ్రీ చిత్తరమ్మ తల్లి జాతర సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,

## తెలంగాణ రాష్ట్రంలో ఈటల రాజేందర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం

### బిజెపి నాయకుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



**కుత్బుల్లాపూర్ – జనవరి 19:(నవభూమి ప్రతినిధి)** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ , ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా స్పందించేనాయకుడని, ఆయన ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వేగంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి, ఆర్థిక శాఖ ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రజల మన్ననలు పొందారన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం 24/7 పని చేస్తున్న ఆయన, ప్రతి ఒక్కరిని సమానంగా పరిగణిస్తూ, సహనం సమ న్యాయంతో నిర్ణయాలుతీ సుకుంటారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల కోసం కష్టపడి పనిచేస్తుంటారని, ఈటల రాజేందర్ గారి నాయకత్వం తాత్కాలిక పరిష్కారాలకు కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదం చేస్తుందని . ఆయన పట్ల ప్రజలందరికీ నమ్మకం విశ్వాసం ఉందని అన్నారు

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి

■ **ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 19, నవభూమి రోమింగ్ న్యూస్:** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు తప్పకుండా ఓటు హక్కును కల్పించాలని ప్రముఖ విద్యావేత్త ట్రస్మా రాష్ట్ర నాయకులు, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ నేషనల్ అడ్వైజర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. హైదరాబాదులో ఆయన ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అక్షరాస్యతకు ప్రైవేట్ స్కూల్స్ ఎంతగానో పాటుపడుతున్నాయని చెప్పారు. 60 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఎంతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ అక్షరాస్య శాతంలో 60 శాతం బాధ్యతను తీసుకుంటున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఇవ్వకపోవడం వల్ల ప్రజాస్వామ్య భావన దెబ్బతింటుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో టీచర్ ఏ టీచర్ అయినా టీచరే... దీనిలో ప్రభుత్వ ప్రైవేటు అని చూడకూడదు... విద్యార్థికి బోధించే బోధనలో ప్రభుత్వ ప్రైవేటు తేడాలు ఉండవని నాణ్యమైన విద్యను మాత్రమే బోధిస్తారు... అనే విషయాన్ని అర్థం చేసుకోవాలని ఎలక్షన్ కమిషన్ కు చేసిన విజ్ఞప్తిలో ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించడం వల్ల ఈ వృత్తులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతుందని చెప్పారు. ప్రైవేట్ టీచర్లకు సరైన గుర్తింపు లేదని నేపథ్యంలో వారికి సముచిత గౌరవం దక్కించడం అవసరమని చెప్పారు. క్వాలిటీతో కూడిన ఉపాధ్యాయులు ఈ వృత్తిలోకి రావడంలేదని, ఇలాంటి ప్రోత్సాహకాలు ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ఆకర్షితులు అవుతారని చెప్పారు. ఫలితంగా మంచి విద్య బోధన విద్యార్థులకు అందుతుందని చెప్పారు.

**విద్యా ప్రపంచంలో ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల పాత్ర ప్రశంసనీయం**

విద్యా ప్రపంచంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ పాత్ర ప్రశంసనీయమని అందులో పని చేసే ప్రతి ఉపాధ్యాయుడు టీచర్ ఎమ్మెల్సీకి అర్హుడని గతంలో ఎలక్షన్ కమిషన్ నుంచి ఆదేశాలు కూడా వచ్చాయన్నారు. అవి ప్రస్తుతం ఇంప్లిమెంట్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలక్షన్ కమిషన్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ఓటేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. కొంతమంది అధికారులు అక్కడక్కడ సహకరిస్తున్నప్పటికీ చాలాచోట్ల ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని ఇవ్వడం లేదని వివరించారు. ఈ విషయంలో న్యాయం జరగకపోతే కోర్టును కూడా ఆశ్రయిస్తామని ఆయన వెల్లడించారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

■ **నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

■ **సభా అధ్యక్షులు రామాచారి**

■ **ముఖ్యఅతిథిగా తెలంగాణ మాజీ తొలి సభాపతి సిరికొండ మధుసూదనా చారి**



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** ప్రళవి గార్డెన్లో కమ్మరి వడ్రంగి కంచరం శిలా శిల్పము స్వర్ణకార చేతివృత్తుల నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నుకోవడం జరిగినది ఎన్నిక ఎన్నుకోబడిన సభ్యులందరూ చేత ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించ నైనది ఈ యొక్క కమిటీ మూడు సంవత్సరాల కాలపరిమితి కొనసాగుతుంది మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మనం చేసే పని మీద మనం పూర్తి బాధ్యతతో పని చేసినట్లయితే ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ అధ్యక్ష పదవిగా నాకు అవకాశం ఇచ్చిన మీ అందరికీ పేరుపేరునా ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మూడు సంవత్సరాల కాలంలో సంఘం కోసం నా సాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు బిజెపి నాయకురాలు అనురాధ మాట్లాడుతూ ప్రపంచ విశ్వకర్మ మహాసభ డల్ హౌస్ లో నిర్వహించారు బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు చాలా చక్కగా నిర్వహించారు అక్కడి వారికి తెలిసిన విధంగా తెలంగాణలో ఉన్నవారికి తెలవదు మనలో క్రమశిక్షణ తక్కువ మనలో క్రమశిక్షణ లోపం ఎక్కువగా ఉంది క్రమశిక్షణను పెంచుకోవాలని కొనియాడారు గడ్డి అన్నారం మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కరాచారి మాట్లాడుతూ విశ్వకర్మలు కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలి కార్పొరేషన్ ద్వారా మనకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అందుతాయి మనం మన సంఘం కోసం నడుము కట్టి భయపడకుండా ఎదురు తిరిగినప్పుడే ఏదైనా సాధించగలుగుతామని ఇక్కడి సభను ఉద్దేశించి కొనియాడారు సాల్వా చారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదటిసారిగా ఎల్బీనగర్ చౌరస్తా నుండి మొదలైంది ఇప్పుడు కూడా ప్రతి విశ్వకర్మ జరుగుతున్న అన్యాయాల మీద ఇక్కడి నుంచే ఉద్యమం చేయడానికి ప్రతి ఒక్కరం ముందంజలో ఉంటారు అని తెలియజేశారు మాకు ఉన్న సమస్యలు రెండే రెండు అవి ఒకటి కర్రకోత సమస్యలు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి నా జాతి బిడ్డలను ఇబ్బంది కాకుండా చూడమని కొనియాడారు అధికారంలో మనకు ఉన్నారు కాబట్టే ఈ సమస్యను ముందుకు తీసుకపోగలిగిన అప్పుడే మనవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి పనులను వారు చేసుకునే పరిస్థితి వచ్చింది అని తెలియజేశారు కార్పొరేషన్ ఉంటే వెయ్యి లేదా రెండు వేల కోట్లు మన సంఘానికి అందే అవకాశం ఉంటుంది. మన ప్రజలు రెక్కాడితేనే డొక్కాడని పరిస్థితి ఇప్పటికీ ఎంతోమంది కర్రవృత్తి చేసుకుంటున్నారు గోత్రం చెప్తేనే తప్ప మనం అని తెలుసుకోలేని పరిస్థితి ఎదురయింది మన విశ్వబ్రాహ్మణులు కూడా ఎమ్మెస్ ఏమీ లోన్స్ కోసం బ్యాంకులకు వెళ్లి అప్లికేషన్ పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు ఈ సంఘం వారిని మనం గుర్తింపుగా ఉంటున్నాం పది సంవత్సరాల క్రితం మనమంటే ఏమిటో తెలియని పరిస్థితిలో ఉండిపోయామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పులిగిల్ల శ్రీనివాస చారి ఎల్బీనగర్ అధ్యక్షులు పెద్దపెల్లి బ్రహ్మచారి ఉపాధ్యక్షులు దార్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాల చారి కోశాధికారి బుల్లోజు నరసింహ చారి గౌరవ అధ్యక్షులు శ్రీనివాసచారి రామాచారి పాల్గొన్నారు

